క్లుప్తంగా

విద్యార్థినికి చేయూత



గీసుకొండ: మండలంలోని మరియపురంలో పేద విద్యార్థిని బిట్ల ఉషారాణికి సర్పంచ్ అల్లం బాలిరెడ్డి సహాయం చేసి చేయూత అందించారు. సోమవారం డిగ్రీ ఫైనలియర్ ఫీజురూ. 15 వేలు, బట్టలకు రూ. 2 వేలను విద్యార్థినికి అందించి చదువులో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి స్వప్న, గ్రామస్తులు ఉన్నారు.

ఎంసీ సభ్యుడిగా వైస్ ఎంపీపీ

రాయపర్తి: హైదరాబాద్ గచ్చిబౌలిలోని మై హోం విహంగ సొసైటీ ఎన్నికల్లో ఎంసీ మెంబర్గా మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంసీ మెంబర్గా ఇది రెండోసారి గెలుపొందినట్లు తెలిపారు.

పోలీస్ కవాతు



దుగ్గొండి: సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని మండలంలోని గిర్నిబావి, చాపలబండ, తిమ్మంపేట, మహ్మదాపురం గ్రామాల్లో సీఐ పూల్యాల కిషన్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ జవాన్లు సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామాల్లో గొడవలు సృష్టించి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై పరమేష్ , పోలీసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా వెంకన్న



నెక్కొండ: మండలంలోని గొట్లకొండకు చెందిన మాలోతు వెంకన్నను బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా నియమించామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య తెలిపారు. అనంతరం మండల గిరిజన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీపీ అబ్దుల్ నబి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్యాదవ్, ఎంపీపీ జాటోతు రమేష్నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, సర్పంచ్ హరికిషన్, తదితరులు పాల్గొన్నారు.

న్యూ టెక్నాలజీ నేర్చుకోవాలి

నర్సంపేట రూరల్ : ప్లేస్మెంట్ కోసం విద్యార్థులు నూతన టెక్నాలజీ నేర్చుకోవాలని బిట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లక్నేపల్లి శివారులోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎడూనెట్ వారిచే నెక్స్ జనరేషన్ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్పై 140 గంటల శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిహరన్, అకాడమిక్ డీన్ వి. నారాయణ, ఏఓ సురేష్, టీఅండ్పీ హెడ్ విక్రమ్రెడ్డి, విభాగాధిపతులు కృష్ణ పాల్గొన్నారు.

జీవాలకు టీకా వేయించాలి

గీసుకొండ: మండల కేంద్రంలో గొర్రెలు, మేకలకు సోమవారం ఉచితంగా పీపీఆర్ టీకా వేసే కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య,సంవర్ధక అధికారి డాక్టర్ ఎం.బాలకృష్ణ ప్రారంభించారు. జీవాల పెంపకందారులు తప్పనిసరిగా వాటికి టీకా వేయించాలని కోరారు. కార్యక్రమంలో 285 జీవాలకు టీకా వేయగా మండల పశువైద్యాధికారి డాక్టర్ వడ్డేపల్లి రమేష్, జేవీఓలు కమికుమార్, నాగరాజు, ఎల్ఎస్ఏ రాంమోహన్, గోపాల మిత్ర అనిల్కుమార్ పాల్గొన్నారు.

పోస్టర్లు తొలగించారు



నల్లబెల్లి: భారత రాష్ట్ర సమితి ఎన్నికల మేనిఫెస్టో–2023 ను ముద్రించి బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ముద్రించిన వాల్పోస్టర్లను మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం అతికించారు. పలువురు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయగా దుగ్గొండి, నల్లబెల్లి మండలాల ఎన్నికల ఫైయింగ్ స్కాడ్ అధికారి రవిందర్ తన సిబ్బందితో కలిసి నల్లబెల్లి మండల కేంద్రానికి చేరుకుని వాల్పోస్టర్లను తొలగించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బీఆర్ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరు

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుకొండ: కండువా కప్పి బీఆర్ఎస్లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుకొండ: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును కాంగ్రెస్, బీజేపీ లాంటి దుష్టశక్తులు అడ్డుకోలేవని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం హన్మకొండలోని తన నివాసంలో దస్రు, నందనాయక్ తండాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మతం, కులం పేరుతో ఓట్లు అడిగే వారికి ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మోతీలాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లెనిన్ గౌడ్, జాగృతి జిల్లా అధ్యక్షులు యార బాలకృష్ణ, రాజు యాదవ్,మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రమోద్ పాల్గొన్నారు.

చల్లాకు హ్యాట్రిక్ విజయం ఖాయం

సంగెం: పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హాట్రిక్గా లక్ష మెజారిటీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం అన్నారు. సోమవారం మండలంలోని కృష్ణానగర్, చింతలపల్లి, కొత్తగూడెం, గాంధీనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ యూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఇంటింటికి వివరించారు. కార్యక్రమంలో కృష్ణానగర్ సర్పంచ్ మోహన్, శంకర్, నాయకులు రాజు, హరిబాబు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్తోనే అన్ని వర్గాలకు న్యాయం



నర్సంపేట : మాట్లాడుతున్న మాధవరెడ్డి

నర్సంపేట: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని 3వ వార్డు వల్లభ్నగర్లో 200 కుటుంబాలు, చెన్నారావుపేట, ఖానాపురం, నల్లబెల్లి, నర్సంపేట మండలంలోని వివిధ గ్రామాలో పలు కుటుంబాలు దొంతి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు.

నెక్కొండ: మండలంలోని పెద్దకొర్పోలు, నెక్కొండ తండా, బంజరుపల్లి, ముదిగొండ, వెంకటాపురం, పత్తిపాక గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పాల్గొన్నారు.

ఖానాపురం: మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు మాధవరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని సోమవారం చేపట్టారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరిబాబు ప్రచారం చేస్తున్నారు.

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్చెడ గ్రామానికి చెందిన సర్పంచ్ తూటి పావని, ఉప సర్పంచ్ వీరన్నలు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. మండలంలోని శంకరం తండా, భగవాన్ తండా, వాయిల్తండా, బాపునగర్, హౌసుల్తండా, కోనాపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు కాంగ్రెస్లో చేరారు.

దుగ్గొండి: మండలంలోని మల్లిపల్లి, మహ్మదాపురం గ్రామాలకు చెందిన పలువురు వివిధ పార్టీలకు రాజీనామా చేసి సోమవారం కాంగ్రెస్లో చేరారు. కార్యక్రమంలో తోకల శ్రీనివాసరెడ్డి, ఎర్రల్లబాబు, ఇంద్రదేవ్, కిరణ్రెడ్డి, నర్సింగరావు, ప్రవీణ్కుమార్, రాజన్న, రవి, రాజేందర్ పాల్గొన్నారు.

మంత్రి నామినేషన్ ఖర్చులకు విరాళం



రాయపర్తి/పర్వతగిరి: పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు నామినేషన్ ఖర్చులకు రాయపర్తి, పర్వతగిరి మండలాల రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు రూ.10 వేల విరాళం అందించినట్లు తెలిపారు. సోమవారం ఆయా మండల కేంద్రాల్లో మంత్రిని కలిసి సంపూర్ణ మద్దతు ఇవ్వడంతోపాటు విరాళం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రామ్మోహనాచారి, నరేందర్రావు, ఉస్మాన్ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



సంగెం: నవంబర్ 18న హైదరాబాద్లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కాపులకనిపర్తిలో మాదిగ యువత చైతన్య సమావేశం నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరికి విజయ్, సదిరం వెంకటేష్, ప్రణీత్, భరత్, వినయ్, శశికుమార్, నాగరాజు, సుమన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమ పాలన బీఆర్ఎస్కే సాధ్యం



నర్సంపేట : మాట్లాడుతున్న రజనీకిషన్



నల్లబెల్లి: మాట్లాడుతున్న జెడ్పీ ఫ్లోర్లీడర్ స్వప్న



రాయపర్తి: బైక్ర్యాలీ నిర్వహిస్తున్న గోపాల్రావు

నర్సంపేట/నల్లబెల్లి: ప్రజా సంక్షేమ పాలన బీఆర్ఎస్కే సాధ్యమని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం న్విహించారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టో పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. 7వ వార్డులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాయిడి రవీందర్రెడ్డి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పదవ వార్డులో రవీందర్రెడ్డి, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. 19వ వార్డులో క్లస్టర్ ఇన్చార్జి బండి రమేష్, పట్టణ ఉపాధ్యక్షుడు యాదగిరి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లబెల్లి మండలంలోని గుండ్లపహాడ్ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్రెడ్డి గెలుపు ఖాయం కావడంతో ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ మునిసిపాలిటీ పాలకవర్గాన్ని బదనాం చేస్తున్నారని మునిసిపల్ చైర్పర్సన్ గుంటి రజనికిషన్ అన్నారు. పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ కౌన్సిలర్లు అసమ్మతితో ఉన్నారని దుష్ప్రచారం పట్ల పార్టీ మునిసిపల్ పాలకవర్గం మనోవేదనకు గురయ్యారన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్ని కల్లో ఎమ్మె ల్యే పెద్ది వెంటనే కార్మికవర్గం ఉంటుందని బీఆర్టీ యూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌ డ్ అన్నారు. ఆటోకార్మికుల సంక్షేమానికి పెద్ది కృషి చేశాడన్నారు.

ఖానాపురం: మండలంలోని ధర్మరావుపేటలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. రామాలయం, శివాలయంలో సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్ ఆధ్వర్యంలో 158 కొబ్బరికాయలు కొట్టి అర్చనలు చేయించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేసి ప్రచారం ప్రారంభించారు.

దుగ్గొండి: తెలంగాణ రాష్ట్రంలో మాల, మాదిగ, ఉప కులాల అభివృద్ధి కేసీఆర్తోనే సాధ్యమవుతుందని టీఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మైసి శోభన్ అన్నారు. మండలంలోని పొనకల్, చాపలబండ, మైసంపల్లి గ్రామాలలోని దళిత కాలనీల్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు.

నెక్కొండ: అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు ప్రజలు బీఆర్ఎస్కు మద్దతుగా నిలువాలని పీఏసీఎస్ చైర్మన్ మారం రాము అన్నారు. సోమవారం పెద్ది గెలుపు కోసం విస్తృత ప్రచారం చేపట్టారు.

రాయపర్తి: మండలంలోని పెర్కవేడు, కొండూరు తదితర గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మ్యానిఫెస్టోతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటును మంత్రి దయాకర్ రావుకు ఓటు వేయాలని కోరారు. మండలంలోని కొండూరులో భారీ బైక్ర్యాలీ నిర్వహించారు.

బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా రాజమల్లు

నర్సంపేట : నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బండి రాజమల్లు నియామకమయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్రెడ్డి బండి రాజమల్లుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడుతూ మాధవరెడ్డి గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, దుగ్గొండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రల బాబు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాదిల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

చెన్నారావుపేట: బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పార్టీ వికలాంగుల రాష్ట్ర నాయకులు, తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, వి–జేఏసీ రాష్ట్ర మీ డియా కో ఆర్డినేటర్, ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లకొండ కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు తన స్వగృహంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 14 ఏళ్లుగా ఉద్యమం నుండి బీ ఆర్ఎస్లో పనిచేస్తున్నానన్నారు. ఆపదలో ఆదుకోని పార్టీలో ఉండలేకనే రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న గొట్టె శ్రీనివాస్

నర్సంపేట రూరల్ : దివ్యాంగులకు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తుందని, దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ నర్సింహా, సీనియర్ సిటిజన్ నోడల్ ఆఫీసర్ గొట్టె శ్రీనివాస్లు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నర్సంపేట, నల్లబెల్లి, ఖానాపూర్ మండలాలకు చెందిన సీబీఓలు, సెర్ప్ వీఓలు, సీసీలు, ఏపీఎం, ఏసీడీపీఓ,ఏఎల్ఎంటీ, దివ్యాంగులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుదమని, ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక

రాయపర్తి: మండలంలోని దరియతండాలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నికను సోమవారం నిర్వహించినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎన్నికల ఇన్చార్జ్ గుడిపూడి గోపాల్రావు తెలిపారు. అధ్యక్షుడిగా తేజా వత్ గోవింద్, ఉపాధ్యాక్షుడు భూక్య యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ రమేష్, యూత్ అధ్యక్షుడిగా తేజావత్ సంతోష్, బూత్ కన్వీనర్గా సో మన్న, యూత్ ఉపాధ్యాక్షుడిగా సుధాకర్, కార్యదర్శిగా తేజావత్ బావుసింగ్, సోషల్మీడియా అధ్యక్షుడిగా నవీన్ మిటీ సభ్యులను ఎన్నిక చేసినట్లు తెలిపారు.

అరూరి రమేష్కు సంపూర్ణ మద్దతు

వర్ధన్నపేట: వర్ధన్నపేట టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్కు మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) సంపూర్ణ మద్దతు ఉంటుందని వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎస్ రమేష్ మాదిగ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొమ్మిదన్నర ఏళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆసరాగా నిలిచారన్నారు. అలాగే మహాజన పోరాట సమితి(ఎంజేఎస్) సైతం అరూరికి సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఈరెల్లి శ్రీనివాస్, వెంకటస్వామి, చిరంజీవి, సారంగపాణి, కుమార్, కర్ణాకర్, రత్నాకర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్తోనే అభివృద్ధి

బీఆర్ఎస్ పాలనతోనే ప్రజలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి అన్నారు. అరూరి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పట్టణంలోని ఏడవ డివిజన్లోని వంశీరాజ్నగర్, బ్లాక్ ఆఫీస్ ప్రాంతంలో ఇంటింటా బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పిన్నింటి వెంకటేశ్వర్రావు, ఎలికట్టె యాకయ్య, తిరుపతి సురేష్, మనోహర్, రమేష్, సాయి, కాంతం, ఆనందం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీజేపీ నాయకుల ప్రచారం



తిర్మలాయపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లి, గన్నారం గ్రామాల్లో సోమవారం బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగ రామ్మోహన్రెడ్డి ఇంటింటికి తిరుగుతూ తనకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, గద్దం నరేందర్, నూనె అనిల్, శ్రావణ్కుమార్, గణేష్, బిక్షపతి, రాజమల్లయ్య, నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.

'విడియాల' వారి సేవలు స్ఫూర్తిదాయకం



నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్న విద్యార్థులతో సర్పంచ్ సురేష్,ఉపాధ్యాయులు

నల్లబెల్లి: పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను 15 ఏళ్లుగా ప్రోత్సహిస్తూ నగదు అందిస్తున్న విడియాల వారి కుటుంబ సభ్యుల సేవలు స్ఫూర్తిదాయకమని రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్ అన్నారు. మండలంలోని మేడపల్లి హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2022–23 విద్యాసంవత్సరంలో పది వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు విడియాల గోపాల్రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు సుధాకర్రావు నగదు ప్రోత్సాహకాలను సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టంతో చదివి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన మేడపల్లి హైస్కూల్ విద్యార్థి భూక్య అఖిల్, నల్లబెల్లి హైస్కూల్కు చెందిన కొత్తపల్లి సిరిమల్లె, ఈరబోయిన నవ్యలకు రూ.4 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించగా, నల్లబెల్లి హైస్కూల్కు చెందిన వడ్లూరి భార్గవి ద్వితీయ స్థానంలో నిలవగా రూ.3 వేలు అందించినట్లు తెలిపారు. మేడపల్లి హైస్కూల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన భూక్య అఖిల్కు రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన చిన్నాల వరుణ్కు రూ.5 వేల నగదును అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

తనిఖీ బృందానికి సహకరించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సంతోష్కుమార్

పర్వతగిరి: పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రసహాయకులు రికార్డులను సకాలంలో అప్పగించి, సామాజిక తనిఖీ పారదర్శకంగా జరిగేలా సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలని ఎంపీడీఓ చక్రాల సంతోష్కుమార్ కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ బృంద సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మంగళవారం నుంచి సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో 2021 సెప్టెంబర్ 1 నుండి మార్చి 31 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓసుశీల్కుమార్ ఎస్ఆర్పి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

కబ్జా భూమిని రక్షించాలి



తహసీల్దార్కు వినతిపత్రం అందజేస్తున్న దౌలత్నగర్ దళిత మహిళలు

పర్వతగిరి: ప్రభుత్వం కేటాయించిన భూమిని దళిత, బడుగు బలహీన వర్గాలకు చెందకుండా కబ్జా చేస్తున్న వారి నుంచి కాపాడాలని దౌలత్నగర్కు చెందిన దళిత మహిళలు కోరారు. సోమవారం తహసీల్దార్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కేటా యించిన ప్రభుత్వ భూమిని మండల కేంద్రానికి చెందిన చింతపట్ల శ్రీనివాసరావు, సు భాషిణి, రమాదేవిలు ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తక్షణమే విచారణ జరిపి కబ్జాదారుల నుంచి భూమిని రక్షించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పర్వతగిరి : మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న అరూరి రమేష్

వర్ధన్నపేట: మండలంలోని కొత్తపల్లికి చెందిన చిర్ర వెంకటయ్య(70) ఆదివారం తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి కొండేటి శ్రీధర్ సోమవారం వెంకటయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అమృతరావు, కుమారస్వామి, సత్యం, గిరిప్రసాద్, శివ, అజయ్ ఉన్నారు.

నర్సంపేట: పట్టణానికి చెందిన కొలువుల సాంబయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు.కాంగ్రెస్ నాయకులు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్రావు, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మునిసిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్కుమార్ ఉన్నారు.

పర్వతగిరి: మండలంలోని వడ్లకొండకు చెందిన వల్లందాసు బాలమ్మ, లింగాల సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే అరూరి రమేష్ సోమవారం మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఏనుగల్లుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాసాని కనకమల్లు అనారోగ్యంతో మృతి చెందాడు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొనఆనరు.

కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం



పర్వతగిరి : పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న కేఆర్ నాగరాజు

పర్వతగిరి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మండలంలోని పర్వతగిరి, అన్నారం, పెద్దతండా, ఏ బీతండా, చింతనెక్కొండ, బట్టుతండా, మోత్యతండా, బూరుగుమడ్ల గ్రామాల బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాగరాజు సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ధర్మసేన, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్రావు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: నాగరాజు గెలుపు కోసం సోమవారం మండలంలోని ఇల్లందలో కాంగ్రెస్ నేతలు ఎద్దు సత్యనా రాయణ, పోశాల వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్లో చేరిక

పట్టణానికి చెందిన రెండో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దుబ్బాక శివకుమార్, డీసీతండాకు చెందిన బీజేపీ నాయకులు భూక్యా బాబులాల్ ఆ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరారు.

సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలి

గీసుకొండ: పరకాల ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డిని మరో మారు గెలిపించడానికి యూత్ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు సిరిసె శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురం, అనంతారం, హర్జ్యా, దస్రు, నందనాయక్ తండాల్లో బీఆర్ఎస్ యూత్ ముఖ్య నాయకుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకతి నాగేశ్వర్రావు, దళిత బంధు మండల చైర్మన్ కోట ప్రమోద్, నాయకులు రవీందర్, స్వామి, లెనిన్, అజార్, రాజేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు



మాట్లాడుతున్న చింతం సదానందం

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెం, గోపాల్రెడ్డినగర్, పోతరాజుపల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్, ఎన్నికల ఇన్చార్జ్ చింతం సదానందం, బీఆర్ఎస్ నాయకులు సుంకరి శివ, గోలి రాజయ్య, దొంగల రమేష్, కొమ్ముల కిషోర్కుమార్, సారంగం, ధర్మేంద్ర, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాధ, రేణుక పాల్గొన్నారు.